


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




బుధవారం 07-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 213 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## 26 ఏళ్ల తర్వాత సీన్ రిపీట్..

### ఈ నెల 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు




దేశ చరిత్రలో ఫస్ట్ టైమ్ వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రాధ్యాన్యతను సంతరించుకోబోతున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీ.. అది కూడా ఆదివారం రోజున ప్రవేశపెట్టనుంది. సాధారణంగా సెలవు దినాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ఆనవాయితీ లేనప్పటికీ, నరేంద్ర మోదీ సర్కార్ ఆ రూల్‌ను బ్రేక్ చేయబోతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. అనంతరం అదే రోజున ఆర్థిక సర్వేను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం నేపథ్యంలో, ఈ బడ్జెట్‌లో సామాన్యులకు పన్ను రాయితీలు, మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చే ప్రకటనలు ఉంటాయని తెలుస్తోంది.

## నేపాల్‌లో ఆందోళనలు తీవ్రం.. భారత్‌తో సరిహద్దు మూసివేత





భారత సరిహద్దును ఆనుకుని ఉన్న నేపాల్ లోని కొన్ని ప్రాంతాల్లో మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగాయి. దీంతో అక్కడ హై సెక్యూరిటీ అలర్ట్ జారీ అయింది. మతపరమైన కంటెంట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నేపాల్ లోని పర్సా జిల్లాలోని బిర్గుంజ్ పట్టణంలో నిరసన మొదలయ్యాయి. ఇవి క్రమంగా హింసాత్మకంగా మారాయి. బిహార్ లోని రక్సౌల్ జిల్లా సరిహద్దుకు ఆనుకుని ఉన్న బిర్గుంజ్ నగరంలో పర్సా జిల్లా యంత్రాంగం కర్ఫ్యూ విధించింది.

మసీదు ధ్వంసం.. సరిహద్దు మూసివేత: నేపాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనుషా జిల్లాలోని కమలా మునిసిపాలిటీలోని సఖువా మారన్ ప్రాంతంలో ఒక మసీదును కొంతమంది వ్యక్తులు ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆందోళనలు, నిరసనలు మొదలయ్యాయి. ఇద్దరు ముస్లిం యువకులు సోషల్ మీడియాలో హిందూ వ్యతిరేకంగా ఉన్న కంటెంట్ ను వ్యాప్తిచేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఏపీ విద్యాశాఖలో ఏదో తప్పు జరుగుతోంది..!

## ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ ప్రభుత్వంలోని విద్యాశాఖ ఉన్నతాధికారులకు కోర్టు ఉత్తర్వులంటే కనీస మర్యాద లేకుండా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తున్నారు కాబట్టి.. తమని ఎవరు ఏం చేయలేరనే భావనతో ఉన్నాతాధికారులు ఉన్నారనిపిస్తోందని హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఉత్తర్వుల అమల్లో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. కోర్టు ఆదేశాలకు కనీస మర్యాద ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఈ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని చూస్తున్నారా? అంటూ హైకోర్టు నిలదీసింది. ఉన్నతాధికారుల ఆలోచన అదే అయితే.. వారిని ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునంటూ హెచ్చరించింది.

ఏపీ విద్యాశాఖలో గోల్‌మాల్..!కాగా, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో ఏదో తప్పు జరుగుతోందని హైకోర్టు అనుమానం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలు, ఉన్నతాధికారులు కోర్టుకిచ్చిన హామీలను.. దిగువస్థాయి సిబ్బంది కూడా తేలిగ్గా తీసుకుంటున్నారని పేర్కొంది. విద్యాశాఖ అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు..

## తెరపైకి మళ్లీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ

### అసెంబ్లీలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన




రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇవాళ అసెంబ్లీలో శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్యాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానుసారంగా, ఎవరి అభ్యర్థనలను పట్టించుకోకుండా చేశారని విమర్శించారు.

## కేసీఆర్ కు తెలియకుండానే బాయ్ కాట్?

### ఆయన సొంత నిర్ణయంతో పార్టీకి డ్యామేజ్!




- అసెంబ్లీ సమావేశాల్లో అనూహ్య మలుపు - బీఆర్ఎస్ బాయ్‌కాట్ షాక్
- కేసీఆర్ సభకు వస్తారని భావించిన వేళ తీసుకున్న సంచలన నిర్ణయం
- అధినేతకు తెలియకుండానే బహిష్కరణ జరిగిందా? పార్టీలో గుసగుసలు
- హరీశ్ రావు నిర్ణయమే పార్టీకి నష్టమా? అంతర్గత చర్చలు హీట్
- బాయ్‌కాట్ డ్యామేజ్‌ను కప్పిపుచ్చే ప్రయత్నాలా? మాక్ అసెంబ్లీ ప్లాన్
- సభకు దూరంగా ఉండటం వల్ల అధికార పక్షనికి లాభమా?
- కవితఉహరీశ్ రావు ఎపిసోడ్ బాయ్‌కాట్‌కు కారణమైందా?

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు కొత్త మలుపు తిరిగాయి. తొలిరోజు సభకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కావడం, నీళ్ల పంచాయతీపై చర్చకు ప్రభుత్వం సైతం ఓకే చెప్పడంతో కృష్ణా, గోదావరి నీటి అంశంలో అధికార ప్రతిపక్షల మధ్య మాటల యుద్ధం ఉండబోతోందని అంతా భావించారు. అదే సమయంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా హరీశ్ రావును నియమించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య బిగ్ ఫైట్ తప్పదనే ఉత్కంఠ ఏర్పడింది. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఏకంగా అసెంబ్లీ సమావేశాలను బీఆర్ఎస్ బాయ్ కాట్ చేయడం అందరిని విస్మయానికి గురి చేసింది.

మిగతా 2 లో

## ఎరక్కపోయి వచ్చాడు.. ఇరుక్కుపోయాడు..!




అనుకున్నదొక్కటి.. అయినదొక్కటి అంటే ఇదేనేమో. ఓ వ్యక్తి దొంగతనం కోసం వెళ్లి.. ఆ ఇంటి ఎగ్జాస్ట్ ఫ్యాన్ కన్నంలో ఇరుక్కుపోయాడు. విషయం తెలుసుకున్న ఇంటి యజమానులతో పాటు ఇరుగుపొరుగు వారు దొంగ అవస్థ పట్ల అయ్యోపాపం అనుకుంటున్నారు. అందుకు సంబంధించి వీడియో ఒకటి సోషల్ మీడియాలో ఇప్పుడు వైరల్ అవుతోంది.

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ.. వైద్యుల పర్యవేక్షణలో కొనసాగుతోన్న చికిత్స




కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మంగళవారం మరోసారి అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన దగ్గు, శ్వాసకోశ ఇబ్బందులతో ఆమె ఢిల్లీలోని ప్రఖ్యాత సర్ గంగారామ్ ఆసుపత్రి లో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్య వర్గాలు వెల్లడించాయి. దేశ రాజధానిలో గత కొద్దిరోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది.

## పోలీసులు నీళ్లు లేని బావిలో దూకి చావాలి-మాజీ మంత్రి రోజా




## కిక్కిరిసిన తెలంగాణ జాగృతి కార్యాలయం.. కవితకు మద్దతుగా తరలివచ్చిన జనం




## గిద్దలూరులో దారుణం.. భార్య చేతిలో భర్త హతం




## కరూర్ తొక్కిసలాట కేసు.. దళపతి విజయ్‌కి సిబిఐ నోటీసులు




## పింఛన్ డబ్బుల కోసం తమ్ముడు హతం!




## కన్న పేగును వదిలించుకున్న కసాయి తల్లి




## ఎచ్పీసీఎల్ విశాఖ రిఫైనరీపై ప్రధాని ప్రశంసల వర్షం



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 07-01-2026

# కేసీఆర్ కు తెలియకుండానే బాయ్ కాట్? ఆయన సొంత నిర్ణయంతో పార్టీకి డ్యామేజ్!

మొదటి పేజీ తరువాయి

తమకు పట్టున్న సబ్జెక్ట్ లో కేసీఆరే స్వయంగా సభకు వచ్చి అధికార పక్షన్ని ఇరుకున పెడతారని అంతా భావించగా అందుకు విరుద్ధంగా సెషన్ ను బహిష్కరించడం రాజకీయ వర్గాలతో పాటు సొంత పార్టీ శ్రేణులను సైతం షాక్ కు గురి చేసింది. దీంతో ఈ నిర్ణయం వెనుక ఎవరున్నారు అనేది గత రెండు రోజులుగా పార్టీలో సీరియస్ డిస్కషన్ నడుస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

అధినేతకు తెలియకుండానే నిర్ణయం?:

అసెంబ్లీ సమావేశాలను బీఆర్ఎస్ పార్టీ బాయ్‌కాట్ చేయడం వెనుక రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. అయితే కేసీఆర్ కు తెలియకుండానే ఈ నిర్ణయం తీసుకున్నారనే గుసగుసలు ఇప్పుడు గులాబీ పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. అధినేతకు తెలియకుండానే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఉన్న హరీశ్ రావు ఈ నిర్ణయం తీసుకున్నారని దీంతో అధికార పక్షనికి అనవసరంగా ఆయుధం ఇచ్చినట్లు అయిందనే ఊహాగానాలు పార్టీలో వినిపిస్తున్నాయి. కేసీఆర్ కు తెలియకుండా జరిగిన ఈ నిర్ణయంతో ఇటు సొంతపార్టీ సభ్యుల నుంచి వ్యతిరేకత వస్తోంది ఈ నిర్ణయంతో జరిగిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసుకునేందుకు బీఆర్ఎస్ రకరకాల ప్రయత్నాలు చేస్తోందనే టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల హరీశ్ రావు పీపీటీ ఇవ్వగా తాజాగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో విపక్షలకు తగిన సమయం ఇవ్వడం లేదని, ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం కల్పించడం లేదని నిరసిస్తూ బీఆర్ఎస్ అసెంబ్లీని బైకాట్ చేసి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ ఎత్తుగడ వేసినట్లు తెలుస్తోంది.

ఇలా చేశారేంటబ్బా?:

అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ అంశంలో తెలంగాణ భవన్ లో పలువురు నేతలు పెదవి విరుస్తున్నారట. అంతా మనకే అనుకూలంగా ఉన్న సమయంలో బాయ్ కాట్ నిర్ణయంతో ఇలాచేశారేంటని నేతలు ఒకరినొకరితో చర్చించుకుంటున్నారట. ఇటీవల హరీశ్ రావు పీపీటీ అయినా ఇప్పుడు మాక్ అసెంబ్లీ పేరుతో జరుగుతున్న ప్రయత్నాలైనా నేరుగా సభలో పాల్గొని మాట్లాడితే ప్రజలకు చేరేది. రికార్డులో నమోదు అయ్యేది కదా? సభకు దూరంగా ఉండటం పార్టీ తప్పుచేసిందనే అపవాదు మూటగట్టుకోవడంతో పాటు అధికార పక్షనికి మార్గం మరింత సులభం చేసినట్లైందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక బాయ్ కాట్ కు ముందు కవిత హరీశ్ రావును టార్గెట్ చేశారు. ఆ మరుసటి రోజే పార్టీ బహిష్కరణ నిర్ణయం తీసుకోవడంతో తన వల్లే అసెంబ్లీ వదిలి వెళ్లిపోయారని పరిస్థితిని కవిత తనకు అనుకూలంగా మలుచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. మొత్తంగా బాయ్ కాట్ ఇష్యూలో ఏం జరిగింది అనేది పార్టీ అధికారికంగా స్పందిస్తుందా అనేది వేచి చూడాలి.

# ఎరక్కపోయి వచ్చాడు.. ఇరుక్కుపోయాడు..!

మొదటి పేజీ తరువాయి

అందులో పేర్కొన్న వివరాల ప్రకారం రాజస్థాన్ లోని కోటాకు చెందిన ఓ కుటుంబం ఇటీవల ఖటూ శ్యాంజీ గుడికి దర్శనం నిమిత్తం వెళ్లింది. దర్శనం అనంతరం ఇంటికి తిరిగి వచ్చింది. ఇంట్లోకి వచ్చి సేదతీరుదాం అనుకునే సరికి వారికి ఒక విచిత్రమైన దృశ్యం కనిపించింది. ఓ వ్యక్తి ఇంటి ఎగ్జాస్ట్ ఫ్యాన్ కన్నంలో ఇరుక్కుపోయి కనిపించడం వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. అతను అందులో నుంచి బయటపడడానికి నానా తంటాలు పడుతుండడంతో చూసి విస్మయానికి గురయ్యారు. కాసేపటికి తేరుకొని అతడిని అసలెందుకు అందులోకి దూరావని ప్రశ్నించారు. అతను చెప్పిన సమాధానానికి ఒకింత కోపం వచ్చినప్పటికీ.. తరువాత అతని అవస్థను చూసి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో పోలీసులకు కూడా సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నానా తంటాలు పడి.. చివరాకరకు కన్నంలో ఇరుక్కున దొంగను మొత్తానికి ఎలాగో అలా బయటకు లాగారు. దీంతో అతడు ఊపిరి పీల్చుకున్నాడు. ఇక ఆ తరువాత ఏం జరిగిందో అందరికీ తెలిసిన విషయమే. అయితే ఇక్కడ మరో షాకింగ్ విషయం ఏమిటంటే.. కన్నంలో దూరి దొంగతనానికి యత్నించిన నిందితుడు ఒక పోలీసు అధికారి కారు డ్రైవర్ అట..! అతని పేరు పవన్ కుమార్ అంట.

# పోలీసులు నీళ్లు లేని బావిలో దూకి చావాలి మాజీ మంత్రి రోజా వివాదాస్పద వ్యాఖ్యలు

నీళ్లు లేని బావిలో దూకి పోలీసులు చావాలంటూ వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మంగళవారం ఆమె నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను చూసి అంతా నవ్వుతున్నారని కామెంట్ చేశారు. ఇందుకు ఏపీ పోలీసులు సిగ్గుపడాలని అన్నారు. దేశంలోనే అట్టడుగు స్థాయిలో ఏపీ పోలీసు డిపార్ట్‌మెంట్ ఉందని ఫైర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, హోంమంత్రిగా ఉన్న అనిత కూడా కేంద్రం తాజాగా విడుదల చేసిన నివేదిక చూసి సిగ్గుపడాలని అన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మాజీ సీఎం జగన్ రూ. 960 కోట్లతో పనులు చేపట్టితే.. ఆ పనులకు ఆపి చంద్రబాబు సర్కార్ చూస్తోందని అన్నారు. ఇంత జరుగుతుంటే పవన్ ఎందుకు ప్రశ్నించడం లేదని మాజీ మంత్రి రోజా ఫైర్ అయ్యారు.

# తెరపైకి మళ్లీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ అసెంబ్లీలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇవాళ అసెంబ్లీలో శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానుసారంగా, ఎవరి అభ్యర్థనలను పట్టించుకోకుండా చేశారని విమర్శించారు. దీంతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

అదే విధంగా తమను పొగిడిన వారి కోసం ఒక విధంగా, పొగడని వారి కోసం మరో విధంగా, తమ అదృష్ట సంఖ్యను ఊహించుకుని అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్‌లో విస్తృతంగా చర్చించి, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారుల నుంచి ప్రత్యేక నివేదిక తెప్పించి, ఇదే శాసనసభలో చర్చ చేపట్టి, అందరి ఆమోదంతో జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# గిద్దలూరులో దారుణం.. భార్య చేతిలో భర్త హతం

మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలంలోని దంతరపల్లెలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో గొడవకు దిగిన భర్తను భార్య మట్టుబెట్టింది. ఈ ఘటనతో ఒక్కసారిగా స్థానికంగా కలకలం రేగింది. పోలీసుల వివరాల ప్రకారం సారమేకల హరి (53) దంతరపల్లె గ్రామంలో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చేవాడు. మద్యం మత్తులో భార్యతో గొడవపడేవాడు. ఇదే కోవలో అతను భార్య లక్ష్మదేవితో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడం గొడవ కాస్త ముదిరింది. దంపతులు ఇద్దరి మధ్య పెనుగులాట మొదలైంది. సహనం కోల్పోయిన లక్ష్మదేవి భర్తపై దాడికి తెగబడింది. కుమార్తెల సహకారంతో తీసుకొని భర్త హరిపై ప్రతిదాడి చేసింది. అంతటితో ఆగకుండా బలమైన వస్తువుతో భర్తను చితకబాదింది. దెబ్బలకు తాళలేక హరి ప్రాణాలను విడిచాడు. విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించారు. ప్రాథమిక ఆధారాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 26 ఏళ్ల తర్వాత సీన్ రిపీట్..

## ఈ నెల 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

దేశ చరిత్రలో ఫస్ట్ టైమ్ వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రాధ్యాన్యతను సంతరించుకోబోతున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీ.. అది కూడా ఆదివారం రోజున ప్రవేశపెట్టనుంది. సాధారణంగా సెలవు దినాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ఆనవాయితీ లేనప్పటికీ, నరేంద్ర మోదీ సర్కార్ ఆ రూల్‌ను బ్రేక్ చేయబోతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. అనంతరం అదే రోజున ఆర్థిక సర్వేను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం నేపథ్యంలో, ఈ బడ్జెట్‌లో సామాన్యులకు పన్ను రాయితీలు, మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చే ప్రకటనలు ఉంటాయని తెలుస్తోంది.

ఆదివారమే ఎందుకంటే..

అయితే, 2017 నుంచి బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టడం సర్వసాధారణం. ఏప్రిల్ 1న కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే నాటికే నిధుల కేటాయింపులు, ఇతర పరిపాలనా ప్రక్రియలు పూర్తి కావాలనే లక్ష్యంతో కేంద్రం ఆ తేదీని ఖరారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ, ఆ పరంపరను కొనసాగిస్తూ అదే రోజున బడ్జెట్ ప్రవేశపెట్టాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. గతంలో 1999లో యశ్వంత్ సిన్హా కూడా సరిగ్గా ఇలాగే ఆదివారం నాడే బడ్జెట్ ప్రవేశపెట్టారు.

నిర్మలా సీతారామన్ సరికొత్త రికార్డు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌తో ఒక అరుదైన మైలురాయిని చేరుకోబోతున్నారు. వరుసగా 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా ఆమె రికార్డు సృష్టించనున్నారు. ఇప్పటి వరకు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధికంగా 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టగా, చిదంబరం 9 సార్లు ప్రవేశపెట్టారు. అయితే, వరుసగా 9 సార్లు ప్రవేశపెట్టిన ఘనత నిర్మలా సీతారామన్‌కే దక్కనుంది.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ..

## వైద్యుల పర్యవేక్షణలో కొనసాగుతోన్న చికిత్స

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మంగళవారం మరోసారి అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన దగ్గు, శ్వాసకోశ ఇబ్బందులతో ఆమె ఢిల్లీలోని ప్రఖ్యాత సర్ గంగారామ్ ఆసుపత్రి లో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్య వర్గాలు వెల్లడించాయి. దేశ రాజధానిలో గత కొద్దిరోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఈ భారీ కాలుష్యం కారణంగానే సోనియా గాంధీ అనారోగ్యానికి గురైనట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. గతంలోనూ ఆమె శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడటంతో ప్రస్తుత గాలి నాణ్యత ఆమె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిందని వైద్యులు భావిస్తున్నారు. ఈ మేరకు ఆసుపత్రిలో చేరిన ఆమెకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఒక సీనియర్ పల్మోనాలజిస్ట్ నేతృత్వంలోని వైద్య బృందం సోనియా గాంధీకి చికిత్సను అందజేస్తున్నారు. ఆమె ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సర్ గంగారామ్ ఆసుపత్రి వర్గాలు బులిటిన్ విడుదల చేశాయి.

# కిక్కిరిసిన తెలంగాణ జాగృతి కార్యాలయం..

## కవితకు మద్దతుగా తరలివచ్చిన జనం

'తెలంగాణ జాగృతి' రాజకీయ శక్తిగా అవతరించబోతోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల బాధ్యులు, కార్యకర్తలు బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చి కవితకు సంఘీభావం తెలుపుతూ మద్దతును ప్రకటించారు. అయితే, తనను కలిసేందుకు వచ్చిన జనసందోహానికి కవిత ఆమె ఇంటి బాల్కనీలో నిలబడి అభివాదం చేస్తూ ముందుకు సాగారు.అనంతరం కిందకు వెళ్లి ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను కవిత అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కాలం నుండి తన వెన్నంటి ఉండి, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లోనూ మద్దతుగా నిలిచిన ఉద్యమకారులను చూసి ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. దీంతో జాగృతి కార్యాలయం పరిసర ప్రాంతాలు 'జై తెలంగాణ', 'కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి' అనే నినాదాలతో మారుమోగాయి. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కవిత గారికి అండగా ఉంటామని వివిధ సంఘాల నేతలు కవిత సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు.

## కరూర్ తొక్కిసలాట కేసు.. దళపతి విజయ్‌కి సిబిఐ నోటీసులు

తమిళనాడులోని కరూర్ లో గత ఏడాది సెప్టెంబర్ 27 జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణను స్పీడప్ చేసింది. ఈ కేసుకు సంబంధించి కీలక సమాచారం సేకరించేందుకు తమిళ వెట్రి కళగం పార్టీ అధినేత దళపతి విజయ్ కి సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసులలో ఈ నెల 12న విచారణకు రావాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మేరకు దేశ రాజధాని ఢిల్లీ లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో విజయ్?ని విచారించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

కాగా, హీరో విజయ్ టీవీకే పార్టీ కరూర్‌లోని వేలుసామిపురం లో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయను చూసేందుకు అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ విషాద ఘటనలో సుమారు 41 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. అయితే, ప్రారంభంలో స్థానిక పోలీసులు ఈ కేసును విచారించినప్పటికీ, బాధితులకు న్యాయం జరగాలంటే స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్లు వచ్చాయి. ఈ క్రమంలోనే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని, గతేడాది అక్టోబర్‌లో ఈ కేసును సీబీఐకి అప్పగించింది. అలాగే, విచారణను పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ఒక పర్యవేక్షణ కమిటీని కూడా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# నేపాల్‌లో ఆందోళనలు తీవ్రం.. భారత్‌తో సరిహద్దు మూసివేత

భారత సరిహద్దును ఆనుకుని ఉన్న నేపాల్ లోని కొన్ని ప్రాంతాల్లో మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగాయి. దీంతో అక్కడ హై సెక్యూరిటీ అలర్ట్ జారీ అయింది. మతపరమైన కంటెంట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నేపాల్ లోని పర్సా జిల్లాలోని బిర్గుంజ్ పట్టణంలో నిరసన మొదలయ్యాయి. ఇవి క్రమంగా హింసాత్మకంగా మారాయి. బిహార్ లోని రక్సౌల్ జిల్లా సరిహద్దుకు ఆనుకుని ఉన్న బిర్గుంజ్ నగరంలో పర్సా జిల్లా యంత్రాంగం కర్ఫ్యూ విధించింది.

మసీదు ధ్వంసం.. సరిహద్దు మూసివేత: నేపాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనుషా జిల్లాలోని కమలా మునిసిపాలిటీలోని సఖువా మారన్ ప్రాంతంలో ఒక మసీదును కొంతమంది వ్యక్తులు ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆందోళనలు, నిరసనలు మొదలయ్యాయి. ఇద్దరు ముస్లిం యువకులు సోషల్ మీడియాలో హిందూ వ్యతిరేకంగా ఉన్న కంటెంట్ ను వ్యాప్తిచేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం బిర్గుంజ్ లో నిరసనకారులు టైర్లను తగలపెట్టారు. ఇది హింసాత్మకంగా మారడంతో.. పోలీసులు సిబ్బందిపై రాళ్లు రువ్వడం, స్థానిక పోలీస్ స్టేషన్ ను సైతం ధ్వంసం చేయడంతో పరిస్థితి అదుపుతప్పింది. దాంతో నిరసనకారులపై టియర్ గ్యాస్ షెల్స్ ను ప్రయోగించారు. ఈ నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో భారత్ నేపాల్ తో పంచుకుంటున్న సరిహద్దులను పూర్తిగా మూసివేసింది. అత్యవసర సేవలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది.

# పింఛన్ డబ్బుల కోసం తమ్ముడు హతం!

రూపాయి.. రూపాయి.. నువ్వేం చేస్తావు? అంటే. తోబుట్టువుల మధ్య వైరం పెంచుతాను. తల్లీ బిడ్డల మధ్య చిచ్చుబెడతాను, చివరికి స్నేహితులను కూడా దూరం చేస్తాను అంటుంది ఆ రూపాయి. ఆ మాట నిజమేమో అనిపిస్తుంది మనసును కలచివేసే ఈ ఘటన చూస్తే. పింఛన్ డబ్బుల కోసం తమ్ముడిని చంపాడు ఓ అన్న. ఈ బాధాకరమైన ఘటన తూర్పుగోదావరి జిల్లాలోని బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం రాజు, బుల్లి సత్తాలు (40) అన్నదమ్ములు. బుల్లి సత్తాలు మానసిక దివ్యాంగుడు. అతనికి ప్రభుత్వం తరపున నెలవారీ పింఛన్ వస్తుంది. అయితే పెద్దవాడైన రాజు సత్తాలును డబ్బుల కోసం తరచూ వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో సత్తాలు నుంచి పింఛన్ డబ్బులను అన్న అయిన రాజు లాక్కునే ప్రయత్నం చేశాడు. సత్తాలు ఇవ్వకపోవడంతో కోపం పెంచుకున్న అతను దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో మానసిక దివ్యాంగుడైన సత్తాలు ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీ విద్యాశాఖలో ఏదో తప్పు జరుగుతోంది..!

## ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ ప్రభుత్వంలోని విద్యాశాఖ ఉన్నతాధికారులకు కోర్టు ఉత్తర్వులంటే కనీస మర్యాద లేకుండా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తున్నారు కాబట్టి.. తమని ఎవరు ఏం చేయలేరనే భావనతో ఉన్నాతాధికారులు ఉన్నారనిపిస్తోందని హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఉత్తర్వుల అమల్లో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. కోర్టు ఆదేశాలకు కనీస మర్యాద ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఈ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని చూస్తున్నారా? అంటూ హైకోర్టు నిలదీసింది. ఉన్నతాధికారుల ఆలోచన అదే అయితే.. వారిని ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునంటూ హెచ్చరించింది.

ఏపీ విద్యాశాఖలో గోల్‌మాల్..!కాగా, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో ఏదో తప్పు జరుగుతోందని హైకోర్టు అనుమానం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలు, ఉన్నతాధికారులు కోర్టుకిచ్చిన హామీలను.. దిగువస్థాయి సిబ్బంది కూడా తేలిగ్గా తీసుకుంటున్నారని పేర్కొంది. విద్యాశాఖ అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు.. రాష్ట్ర సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావుపై సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. ఫిబ్రవరి 4న ఆయన స్వయంగా కోర్టుకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ విషయంపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మతో కూడిన ధర్మాసనం.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పార్ట్-టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న వారు.. తమను మధ్యలోనే తొలగించడాన్ని 2023లో హైకోర్టులో సవాల్ చేశారు. దీంతో వారిని కొనసాగించాలని సింగిల్ జడ్జ్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. ఈ తీర్పును అధికారులు అప్పీల్ చేశారు. అయితే కోర్టు ఆదేశాలను అమలు చేస్తామని.. గత విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది హామీ ఇచ్చారు.కాగా, ఆ హామీకి విరుద్ధంగా విజయనగరం ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)వ్యవహరించారని పిటిషనర్లు వాదించారు. పీజీటీలను ఇతర స్థానాలకు ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. నిర్దిష్ట జీతం కాకుండా గంటల చొప్పున వేతనం లెక్కగట్టారని కోర్టుకు నివేదించారు. దీంతో అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే విజయనగరం పీడీ చేసిన పనికి.. రాష్ట్ర స్థాయి పీడీని బాధ్యుడిని చేయడం సరికాదని ప్రభుత్వ తరపున న్యాయవాది కోర్టులో వాదించారు. దీనిపై స్పందించిన కోర్టు.. ఉన్నాతాధికారులు కేవలం ఆదేశాలు ఇవ్వడానికే కాదని.. వాటి అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టం చేసింది. అందుకే ఆయనకు కోర్టు ధిక్కరణ నోటీసులు ఇచ్చామని పేర్కొంది హైకోర్టు.

# కన్న పేగును వదిలించుకున్న కసాయి తల్లి



ఆడపిల్ల పుడితే అదృష్టవంతులని భావించే ఈ రోజుల్లో కూడా ఓ కసాయి తల్లి కన్న పేగును వదిలించుకుంది. ఈ అమానవీయ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని శ్రీ బసవ లింగేశ్వర స్వామి దేవాలయ పరిసరాలలో గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పసికందును వదిలేసి వెళ్లారు. వదిలేసి వెళ్లిన కాసేపటికే ఆ పాప ఏడుపు కేకలు వినిపించడంతో చుట్టుపక్కల వారు అక్కడికి వెళ్లి చూడగా చిన్నారి ఉండడాన్ని గమనించారు. పాప వద్ద ఎవరు లేకపోవడంతో స్థానికులు కొద్దిసేపు ఆశ్చర్యానికి గురయ్యారు. పసికందును వదిలి వెళ్లడానికి ఆ కసాయి తల్లికి చేతులు ఎలా వచ్చాయి అంటూ స్థానికులు మండిపడ్డారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని ఆ చిన్నారిని బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## ఎచ్పీసీఎల్ విశాఖ రిఫైనరీపై ప్రధాని ప్రశంసల వర్షం



ఎచ్పీసీఎల్ విశాఖ రిఫైనరీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. భారత ఇంధన భద్రతకు ఈ రిఫైనరీ మరింత వేగాన్ని ఇస్తుందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాకారం చేసే దిశగా దోహదపడుతుందని పేర్కొన్నారు. తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. తన పోస్టులో కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ ట్వీట్ ను షేర్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి విశాఖ రిఫైనరీ విషయమై కీలక వ్యాఖ్యలను తన ఎక్స్ ఖాతా వేదికగా చేసిన విషయం విదితమే.విశాఖపట్నం కేంద్రంగా భారతదేశ ఇంధన రంగంలో సరికొత్త చరిత్ర లిఖించబడిందని.. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తన విశాఖ రిఫైనరీలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ' ని విజయవంతంగా ప్రారంభించిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కిందన్నారు. ఇంధన భద్రతను పెంపొందించడం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఇది ఒక కీలక ముందడుగుగా కొనియాడారు. ఈ అత్యాధునిక సదుపాయం భారత ఆర్థిక వ్యవస్థను మరింత వేగవంతం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో సుమారు 2,200 మెట్రిక్ టన్నుల బరువున్న మూడు భారీ 'ఎల్ సి-మాక్స్' రియాక్టర్లను అమర్చారన్నారు.ఇది కేవలం ఒక రిఫైనరీ విభాగం మాత్రమే కాదని, భారత్ సాధించిన సాంకేతిక విజయానికి ప్రతీకని కొనియాడారు.అధునాతన 'రెసిడ్యూ హైడ్రోక్రాకింగ్' టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా గతంలో వృథాగా పోయే ముడి చమురు అవశేషాల నుండి ఏకంగా 93 శాతం వరకు అధిక విలువైన ఇంధన ఉత్పత్తులను సేకరించవచ్చని వివరించారు. దీనివల్ల ప్రతి ముడి చమురు చుక్కను గరిష్టంగా వినియోగించుకోవడానికి వీలవుతుంది. ఈ సాంకేతికత ద్వారా పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల లభ్యత పెరగడమే కాకుండా.. విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టు తూర్పు తీర ప్రాంత సామాజిక-ఆర్థిక అభివృద్ధికి, దేశ ఇంధన స్వయం సమృద్ధికి వెన్నెముకగా నిలవనుందని వెల్లడించారు.

# యాదగిరిగుట్టలో

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం (06-01-2026) క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో గల విష్ణు పుష్కరిణి ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామికి ఆలయ అర్చక బృందం మన్య సూక్త పారాయణంతో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సింధూరంతో స్వామివారిని విశేషంగా అలంకరించి, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పూలమాలలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నాగవల్లి దలార్చనతో ప్రత్యేక ఆకు పూజను ఘనంగా నిర్వహించారు.

# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు

ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: భువనగిరిలోని ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు మంగళవారం (06 జనవరి 2026) భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సరము, దక్షిణాయణం, పుష్య మాసం కృష్ణ పక్షం తదియ మంగళవారం సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారికి ఉదయాన్నే అర్చకులు విశేషంగా సుప్రభాత సేవను నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు మరియు ముప్పై మూడు కోట్ల దేవతలు కొలువుతీరిన గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 7 గంటలకు స్వామివారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలు, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాలతో సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని కూడా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఉదయమే శ్రీ ఆండాళ్ అమ్మవారికి నవ కలశ పూర్వకంగా పంచామృతాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధభరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపంలో నిత్య కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రోచ్చారణలు, మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులు ఆనంద పరవశులయ్యారు. ప్రతిరోజులాగే నిత్యాన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5 వేల మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ, భక్తుల గోవింద నామస్మరణలు, మేళతాళాలు, మృదంగ మంగళ ధ్వనుల మధ్య



తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

# నివాసం లేని కుటుంబానికి అండగా జిల్లా కలెక్టర్ 200 గజాల స్థలం మంజూరు



ఇది కద నిజం,యాదాద్రి: సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్రా చారి కుటుంబం నివసించేందుకు సరైన ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా కలెక్టర్ హనుమంత రావు దృష్టికి రావడంతో, ఆయన మానవీయ స్పందనతో ప్రభుత్వ తరపున 200 గజాల చదరపు స్థలాన్ని మంజూరు చేశారు. మంగళవారం భరత్ చంద్రా చారిని కలెక్టర్ దత్తత తీసుకుని, అతని చదువుకు ప్రతి నెల ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు కుటుంబానికి నెలకు సరిపడా సరుకులను అందిస్తున్నారు. కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను కలెక్టర్‌కు వివరించగా, స్థానిక తహసీల్దార్ ద్వారా పరిశీలన చేయించి నివాసం కోసం ప్రభుత్వం తరపున స్థలాన్ని మంజూరు చేయించారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద భరత్ చంద్రా చారి కుటుంబానికి ఇంటిని మంజూరు చేసి, ప్రభుత్వ సహకారంతో ఇల్లు నిర్మించి ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. త్వరలోనే భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

# "రాజకీయ నాయకులు సొంత అవమానాలను ప్రజలకు రుద్దడం సరికాదు" - జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ


**- రాజకీయ వ్యూహకర్త నేలంటితో కేఎస్ఆర్ గౌడ భేటీలో పరివర్తన రాజకీయాలపై చర్చ**

ఇది కద నిజం, హైదరాబాద్ : ప్రస్తుత రాజకీయాలు, ఒకప్పటి పార్టీల తీరు, భవిష్యత్తు పాలిటిక్స్ ప్రజల స్పందన వంటి అంశాలు, నవ తరానికి నూతన రాజకీయాలు వంటి విషయాలపై జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ సమాజంలోని వివిధ నేపథ్యానికి చెందిన ఆలోచనాపరులు, మేధావులను కలిసి వారి అనుభవాలను స్వీకరిస్తున్నారు. నవ తరాన్ని పరివర్తన రాజకీయాల వైపు నడిపించేందుకు జై స్వరాజ్ పార్టీని వేదిక చేసుకుని కేఎస్ఆర్ గౌడ చేస్తున్న కృషిలో భాగంగా మంగళవారం సీనియర్ జర్నలిస్టు, రచయిత, పొలిటికల్ స్ట్రాటజిస్టు నేలంటి మధుతో భేటీ అయ్యారు. మధు అనుభవాలు, నేటి తరం ఏమి కోరుకుంటున్నారు, బూతు రాజకీయాలపై జనం అభిప్రాయం, రాజకీయ నాయకుల సొంత ఇంట్లో జరిగే అవమానాలను ప్రజలకు రుద్దడం వంటి అనేక అంశాలను చర్చించినట్లు కేఎస్ఆర్ గౌడ అన్నారు. పరివర్తన రాజకీయాల కోసం తాము చేస్తున్న కృషి మధు తన మద్దతు ప్రకటించారని కేఎస్ఆర్ గౌడ తెలిపారు.



# ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**• బీజేపీ నవాబుపేట్ మండలం బీజేపీ అధ్యక్షులు సింగితం చంద్రకాంత్**



ఇది కద నిజం, నవాబుపేట్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఉజ్వలా గ్యాస్ యోజన ద్వారా అర్హులైన వారికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌లు అందజేస్తున్నట్లు బీజేపీ నవాబుపేట్ మండలం అధ్యక్షులు సింగితం చంద్రకాంత్ తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని అన్నారు., రేషన్ కార్డులో ఉన్న ఎవరిపేరు మీద కూడా ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇంతకు ముందు ఎటువంటి గ్యాస్ కనెక్షన్‌కు లింక్ లేకుండా ఉండటం తప్పనిసరి అని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో రేషన్ కార్డు, రేషన్ కార్డులో ఉన్న సభ్యుల ఆధార్ కార్డులు, జి-రాక్స్ (జిరాక్స్) ప్రతులు, దరఖాస్తుదారుడి రెండు ఫొటోలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ కోసం పనిచేస్తున్న మొబైల్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సింగితం చంద్రకాంత్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# తాండూరు పట్టణ ఓటర్ల జాబితాలో తీవ్ర వ్యత్యాసాలు..

- గందరగోళంగా ఓటర్ల విభజన
- తక్షణ విచారణ కోరుతున్నాం పైలెట్ రోహిత్ రెడ్డి



ఇది కద నిజం, తాండూరు: ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, తప్పుగా నమోదు అయిన ఓటర్ల పేర్లను తొలగించి, గత మున్సిపల్ ఎన్నికల వార్డు మ్యాపింగ్ ప్రకారం సరిచేసి ఓటర్ల జాబితాను రూపొందించాలని పైలెట్ రోహిత్ రెడ్డి ఈరోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడరు. తాండూరు పట్టణంలో తాజాగా విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నట్లు రోహిత్ రెడ్డి తెలిపారు. వార్డుల వారిగా జరిగిన ఓటర్ల విభజన కూడా చాలా గందరగోళంగా ఉందన్నారు. 20192020 మున్సిపల్ ఎన్నికల సమయంలో తాండూరు పట్టణంలో మొత్తం ఓటర్ల సంఖ్య 64,090గా ఉండగా, 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ సంఖ్య 66,304కు పెరిగిందన్నారు. అంటే నాలుగేళ్ల వ్యవధిలో కేవలం 2,214 ఓటర్ల మాత్రమే పెరుగుదల నమోదు కాగా తాజాగా 2026 సంవత్సరానికి విడుదలైన ఓటర్ల జాబితాలో మొత్తం ఓటర్ల సంఖ్య 77,110 అంటే 2023 తర్వాతి కాలంలోనే 10,806 ఓటర్లు అదనంగా నమోదైనట్లు అవుతోందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన ఓటర్లు, సహజ జనాభా పెరుగుదల కారణంగా కొంతమేర పెరుగుదల సహజమే అయినప్పటికీ, ఈ స్థాయిలో ఒకేసారి ఓటర్ల సంఖ్య పెరగడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, అర్హతలేని మరియు తప్పుగా నమోదు అయిన ఓటర్ల పేర్లను తొలగించి, గత మున్సిపల్ ఎన్నికల వార్డు మ్యాపింగ్ ప్రకారం సరిచేసి ఓటర్ల జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, నరేందర్ గౌడ్, సలీం, అనురాధ, రవీందర్, బషారత్ అలీ, యూనిస్, అంజద్ ఖాన్, జావేద్, నరసింహ, అస్ఫక్ తదితరులు ఉన్నారు.

# ఎల్లూరుగౌరిదేవిపల్లి వాల్వ్ నిర్వహణతో త్రాగునీటి సరఫరాలో అంతరాయం

ఇది కద నిజం,వికారాబాద్: పరిగి నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు మరియు గ్రామాలకు త్రాగునీటి సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ తెలిపారు. ఎల్లూరు నుంచి గౌరిదేవిపల్లి వద్ద వాల్వ్ నిర్వహణ పనులు చేపట్టిన కారణంగా ముడి నీటి సరఫరా నిలిచిపోనుందని, అందువల్ల జనవరి 7 నుండి జనవరి 11 వరకు త్రాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఈ కాలంలో ప్రజలు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకుని, అధికారులకు సహకరించాలని మిషన్ భగీరథ అధికారులు కోరారు.

# ఎమ్మెల్యే టీఆర్ఆర్ నిధులతో ఖాన్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



ఇది కద నిజం, పరిగి: పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఖాన్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నిధులతో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమం ఇంచార్జి సర్వర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి సర్వర్ మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే 13వ వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే టీఆర్ఆర్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

# అక్రమ ఎర్రమట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలి

- KVPS, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్
- యాలాల దేవనూర్ లో అక్రమ ఎర్రమట్టి తరలింపు
- హిటాచీ, 3 టిప్పర్లతో 10 మీటర్ల లోతు తవ్వకం
- కాంట్రాక్టర్ మధు గౌడ్‌పై చర్యలు తీసుకోవాలి



ఇది కద నిజం, తాండూరు: యాలాల మండలంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్ మధు గౌడ్‌పై, అలాగే ఆయనతో కుమ్మక్కైన ఆర్ఐ చరణ్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని KVPS (కులవ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యాలాల మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా KVPS జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు. బుగ్గప్ప, కుర్మ సంఘం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ యాలాల మండలం దేవనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండ అనుబంధ గ్రామం మల్లన్న కుచ్చ ప్రాంతంలో గత 12 రోజులుగా హిటాచీ యంత్రం మరియు మూడు టిప్పర్లతో ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. దేవనూర్ గ్రామపంచాయతీ దుబ్బ తండ గ్రామంలోని సర్వే నెంబర్ 184లో సుమారు పది మీటర్ల లోతు వరకు హిటాచీ సహాయంతో ఎర్రమట్టిని తవ్వి తరలించడం జరిగిందని వారు ఆరోపించారు. ఈ విషయమై కులవ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, అక్రమ తరలింపులపై స్థానిక ఎమ్మార్వోకు సమాచారం అందించగా, ఆర్ఐ చరణ్ కుమార్‌ను అక్కడికి పంపినట్లు తెలిపారు.

ఫిర్యాదు అనంతరం ఆర్ఐ హిటాచీ, టిప్పర్ల తాళాలు తీసుకుని వచ్చినప్పటికీ, సాయంత్రం సమయంలో వాటిని పోలీసులకు అప్పగించకుండా కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై పట్టుకున్న టిప్పర్లు, ఇతర వాహనాలను వదిలివేశారని ఆరోపించారు. ఈ విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ఆర్ఐ చరణ్ కుమార్‌పై, అలాగే అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్ మధు గౌడ్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఎమ్మార్వో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

---

### మున్సిపల్ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలకు

# 9వ తేదీ వరకు గడువు

- రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్



ఇది కద నిజం, రంగారెడ్డి జిల్లా: రంగారెడ్డి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన సర్వపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి తరపున చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, నాయకులు నారాయణ యాదవ్, పొన్నమొని మల్లేష్ యాదవ్, లక్ష్మీపతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ మున్సిపాలిటీల్లోని ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా లేదా వార్డుల మార్పులు జరిగినట్లు గమనించినా ఈ నెల 9వ తేదీ లోపు అభ్యంతరాలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా, ఎలాంటి గందరగోళం లేకుండా నిర్వహించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ మున్సిపాలిటీల్లోని ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా లేదా వార్డుల మార్పులు జరిగినట్లు గమనించినా ఈ నెల 9వ తేదీ లోపు అభ్యంతరాలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా, ఎలాంటి గందరగోళం లేకుండా నిర్వహించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా చేవెళ్ల పార్లిమెంట్ బీజేపీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ**, ఓటర్ల జాబితాలో పేర్లు తప్పుగా ఉన్నా, ఒక వార్డులోని ఓటర్లు మరో వార్డులో కనిపిస్తున్నా వెంటనే స్పందించి మార్పులు చేసుకోవాలని కోరారు. ఆయా మున్సిపాలిటీల అధ్యక్షులు, కీలక నేతలు ఈ సవరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, బాధితులు తమ అభ్యంతరాలను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

---

# భారత్‌కు బంగ్లాదేశ్ జట్టును పంపం.. మేం ఐసీసీతోనే తేల్చుకుంటాం!



స్పోర్ట్స్ న్యూస్, 06 జనవరి (ఇది కద నిజం ): భారత్‌లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్ 2026కు తమ జట్టును పంపడంపై భద్రతా పరమైన ఆందోళనలు ఉన్నాయని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బిసీబీ) అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశానికి జట్టును పంపడం తమకు సురక్షితంగా అనిపించడం లేదని సోమవారం మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇదే విషయాన్ని బీసీబీ అధికారికంగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి లేఖ ద్వారా తెలియజేసినట్టు వెల్లడించారు. ఐపీఎల్ 2026లో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహమాన్ ఆడకూడని బీసీసీఐ ఆదేశాలు జారీ చేయడమే ఈ పరిణామాలకు కారణం. ఈ నేపథ్యంలోనే బీసీబీ కీలక నిర్ణయం తీసుకుంది.'ఈ నిర్ణయం తీసుకునే ముందు బిసీబీ బోర్డు డైరెక్టర్లతో కలిసి రెండుసార్లు సమావేశం అయ్యాం. ప్రస్తుత పరిస్థితుల్లో 2026 టీ20 వరల్డ్‌కప్ ఆడేందుకు బంగ్లాదేశ్ జట్టును భారత్‌కు పంపడం సురక్షితం కాదని భావించాం. అందుకే ఐసీసీకి లేఖ రాశాం. భద్రతే మాకు ప్రధాన సమస్య. ఈ విషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే ఐసీసీతో మీటింగ్ ఉంటుందని ఆశిస్తున్నాం. ఆ సమావేశంలో మా సమస్యలను పూర్తిగా వివరిస్తాం. ఇది ఐసీసీ నిర్వహిస్తున్న టోర్నీ. కాబట్టి మేము బీసీసీఐతో కాకుండా ఐసీసీతోనే సంప్రదింపులు జరుపుతున్నాం' అని బిసీబీ అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం తెలిపారు. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ జట్టు 2026 టీ20 వరల్డ్‌కప్‌లోభాగంగా భారత్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో మూడు మ్యాచ్‌లు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, ఒక మ్యాచ్ ముంబైలో జరగాల్సి ఉంది. గ్రూప్ 'సి'లో ఉన్న బంగ్లాదేశ్ ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్, ఇటలీ, నేపాల్ జట్లతో పోటీ పడాల్సి ఉంది. ఐసీసీ ఒప్పుకుంటే బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లను భారత్‌లో కాకుండా శ్రీలంకలో ఆడే అవకాశాలు ఉన్నాయి. దాయాది పాకిస్థాన్ మ్యాచ్‌లు లంకలో జరుగుతున్న విషయం తెలిసిందే. చూడాలి మరి ఐసీసీ ఏ నిర్ణయం తీసిఉంటుందో. ఇటీవల భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, ఆమె గత ఆగస్టులో భారత్‌కు రావడంతో పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసనల సమయంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో పలువురు విద్యార్థులు మృతి చెందారు. హసీనా గద్దె దిగిన తర్వాత బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరిగాయి. ఈ రాజకీయ, సామాజిక పరిణామాల నేపథ్యంలోనే టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొనేందుకు భారత్‌కు రావడంపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు భద్రతా ఆందోళనలు వ్యక్తం చేయడం ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

---

# వైభవ్ సూర్యవంశీ నయా చరిత్ర.. రిషబ్ పంత్ రికార్డు బద్దలు!



స్పోర్ట్స్ న్యూస్, 06 జనవరి (ఇది కద నిజం): భారత అండర్-19 జట్టు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 2026 ఏడాదిని ఘనంగా ఆరంభించాడు. దక్షిణాఫ్రికా అండర్-19 జట్టుతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బెనోనీ లోని విల్లోమూర్ పార్క్‌లో జరిగిన రెండో యూత్ వన్డేలో మెరుపు ఇన్నింగ్స్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. కేవలం 15 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించి.. యూత్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన ఫిఫ్టీ నమోదు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. అయుష్ మాత్రే గైర్హాజరీలో భారత అండర్-19 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న వైభవ్.. దక్షిణాఫ్రికా బౌలర్లపై విరుచుకుపడి 24 బంతుల్లో 68 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్, 10 భారీ సిక్సులు ఉండడం విశేషం. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో వైభవ్ సూర్యవంశీ యూత్ వన్డేల్లో వేగవంతమైన అర్ధ సెంచరీ రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పటివరకు ఈ రికార్డు భారత స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ పేరిట ఉండేది. 2016 అండర్-19 వరల్డ్‌కప్‌లో నేపాల్‌పై ధాకాలో పంత్ 18 బంతుల్లో ఫిఫ్టీ చేశాడు. ఎనిమిదేళ్లుగా పంత్ పేరుపై ఉన్న ఆ రికార్డును వైభవ్ బ్రేక్ చేశాడు. బహుశా భారత యువ సంచలనం వైభవ్ నెలకొల్పిన ఈ రికార్డు బద్దలవడం కష్టమే అని చెప్పాలి. 14 ఏళ్ల వైభవ్ రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్న విషయం తెలిసిందే. గతేడాది ఇంగ్లండ్‌తో వోర్సెస్టర్‌లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 52 బంతుల్లోనే సెంచరీ చేసి జూనియర్ స్థాయిలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్‌లోనూ వైభవ్ తన సత్తా చాటాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన అతడు.. గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది సంచలనం సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో ఓ భారత ఆటగాడు చేసిన అత్యంత వేగవంతమైన శతకంగా అది రికార్డులకెక్కింది. దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందు వైభవ్, విజయ్ హజారే ట్రోఫీలో బీహార్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అద్భుత ప్రదర్శనల ఫలితంగా భారత 'ఏ' జట్టుకు తొలిసారి పిలుపు అందుకున్నాడు. కేవలం 14 ఏళ్ల వయసులోనే దేశవాళీ, అంతర్జాతీయ స్థాయిల్లో వరుసగా రికార్డులు సృష్టిస్తున్న ఈ యువ సంచలనం భారత క్రికెట్ భవిష్యత్తుగా అభిమానులు అభివర్ణిస్తున్నారు.